సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 289 పేజీలు: 8 మంగళవారం 4-3-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606



# ఇక డిజిటల్ !

**ప్రజల్లో డిజిటల్ అక్షరాస్యత పెంచాలి.. కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలి**

**వాట్సాప్ గవర్నెన్స్‌పైనా అవగాహన కల్పించాలి.. ఫిర్యాదులు, అర్జీలు కూడా వాట్సాప‌లో స్వీకరణ.. ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు**

**అన్న క్యాంటీన్లపై 90% సంతృప్తి.. సీఎంకు వివరించిన అధికారులు**

అమరావతి: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ డిజిటల్ అక్షరాస్యుడిగా మారేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇలా చేయడం ద్వారా రాష్ట్రాన్ని డిజిటల్ ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేయాలని సూచించారు. ఈ దిశగా అధికారులు కూడా కృషి చేయాలని ఆదేశించారు. డిజిటల్ అక్షరాస్యత పెరిగితే.. వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగించడమూ పెరుగుతుందని సీఎం చెప్పారు. పీపుల్స్ పర్సెప్షన్, ఆర్టీజీఎసపై సోమవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించడంతో పాటు.. ప్రజల నుంచి ఫిర్యాదులు, అర్జీలు స్వీకరిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సదుపాయం గురించి ప్రజలకు వివరించాలన్నారు. నిరక్షరాస్యులు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా తమ ఫిర్యాదులు ప్రభుత్వానికి పంపేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

# బీజేపీ, పీఆర్‌టీయూకు చెరొకటి

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఫలితాల వెల్లడి

**కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్‌ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య (బీజేపీ).. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలుపు**

**వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి...రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపు**

కొనసాగుతున్న కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఓట్ల వడబోత

మంగళవారం మధ్యాహ్నం కౌంటింగ్ మొదలయ్యే అవకాశం

అధికారుల తీరుపై అభ్యర్థుల మండిపాటు... ఓటేయడంపై ఈసీ అవగాహన కల్పించలేదని విమర్శలు

చిన్న పొరపాట్లు, కామెంట్లతో ఓట్లపై అనర్హత వేటు

50 వేల గ్రాడ్యుయేట్ ఓట్లు చెల్లలేదని ప్రచారం... ఖండించిన ఈసీ



నల్లగొండ: రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో ఒకటి బీజేపీ కైవసం చేసుకోగా, మరొకటి పీఆర్‌టీయూ సొంతం చేసుకుంది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలవగా, వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి రెండో ప్రాధాన్యత ఓట్లతో విజయం సాధించారు. కరీంనగర్%-%మెదక్%-% నిజామాబాద్%-%ఆదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల వడబోత కార్యక్రమం సోమవారం సాయంత్రం మొదలుకాగా, ఇంకా కొనసాగుతూనే ఉంది. ఓట్ల వడబోత పూర్తయ్యాక, కట్టలు కట్టి, మంగళవారం మధ్యాహ్నం తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

- మిగతా 2వ పేజీలో



# కూటమికే జేజేలు!

**'కృష్ణా-గుంటూరు' పట్టభద్రుల స్థానంలో ఆలపాటికి తొలి ప్రాధాన్యంలో భారీ మెజారిటీ గోదావరిలోనూ ఆధిక్యంలో..**

**ఉత్తరాంధ్రలో పీఆర్టీయూ, ఏపీటీఎఫ్ అభ్యర్థులిద్దరికీ టీడీపీ మద్దతు**

**ఇక్కడ పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులునాయుడు గెలుపు**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోని అధికార కూటమి విజయ ఢంకా మోగిస్తోంది. కృష్ణా-గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో 'కూటమి' గెలుపు జెండా ఎగురవేయడం ఖాయమైంది.

- మిగతా 2వ పేజీలో



## గోదావరిలో తెలంగాణ నికర వాటా

# తేల్చాల్సిందే

**ఎన్డీయే భాగస్వామిగా వేగంగా అనుమతులు ఇప్పించండి**

**అప్పటి వరకూ ఏపీ ప్రాజెక్టులపై అభ్యంతరాలు తెలుపుతాం**

**ఏపీ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టీకరణ**

**గోదావరిలో నికర జలాల కేటాయింపులు జరగనప్పుడు అదనపు జలాలను వినియోగించుకుంటామనడం సరికాదు**

**లెక్కలు తేలేది పూర్తిస్థాయి కేటాయింపులు జరిగిన తర్వాతే..**

**కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి వినతి**

న్యూఢిల్లీ: "తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న ఏపీ సర్కారు కేంద్రంతో మాట్లాడి తెలంగాణ ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇప్పించాలి. తెలంగాణకు నీటి కేటాయింపులు జరగకుండా, రాష్ట్ర ప్రాజెక్టుల భవిష్యత్తు అగమ్యగోచరంగా

- మిగతా 2వ పేజీలో

# పదవి కోసం మోదీకి రేవంత్ భజన

**ఢిల్లీకి పోయివచ్చినంక ట్రెండ్ మార్చిండు**

**కాంగ్రెస్ హయాంలో తెలంగాణ అథోగతి**

**సర్కారు నిర్లక్ష్యంతోనే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం**

**10 రోజుల తర్వాత వెళ్లి సీఎం చిల్లర మాటలు**

**ముఖ్యమంత్రి రేవంత్‌పై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఫైర్**

మిగతా 2లో



# కూటమి ప్రభుత్వానికి ప్రభుత్వ టీచర్లు బాగా బుద్ధి చెప్పారు: బొత్స



అమరావతి : ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి భారీ షాక్ తగిలింది. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీనివాసుల నాయుడు గెలుపొందారు. కూటమి అభ్యర్థి పాకలపాటి రఘువర్మ ఓడిపోయారు. కూటమి ప్రభుత్వ ఓటమిపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ స్పందించారు.

- మిగతా 2వ పేజీలో

ప్రజా అస్త్రం
మంగళవారం
4-3-2025

# ఇక డిజిటల్ !

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నుంచి ఏ సేవ కావాలన్నా అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా కేవలం తమ ఫోనులో వా ట్సాప్ ద్వారా సేవలు పొందే అవకాశాన్ని ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తోందన్నారు.

**అన్న క్యాంటీన్‌లలో భోజనం భేష్**

అన్న క్యాంటీన్‌లలో భోజనం చాలా బాగుందన్న ఫీడ్‌బ్యాక్ వస్తోందని.. క్యాంటీన్‌లలో తింటున్నవారు సంతృప్తి చెందుతున్నారని సీఎం చంద్రబాబుకు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అన్న క్యాంటీన్ నిర్వహణపై 90 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు పి.నారాయణ, కింజరాపు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎం ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈవో మాధురి తదితరులు పాల్గొన్నారు.

**నెలాఖరుకు 350 సేవలు**

ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 200 సేవలు అందిస్తున్నామని.. ఈ నెలాఖరుకు మరో 150 సేవలు అందబాటులోకి తీసుకువస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆర్టీజీఎస్ కార్యదర్శి కాటంనేని భాస్కర్ వివరించారు. ఈ నెలాఖరుకు మొత్తంగా 350 సేవలు, అనంతరం మొత్తంగా 500 సేవలకు విస్తరిస్తామని భాస్కర్ వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను పెద్దఎత్తున ఉపయోగించి "వన్ స్టేట్.. వన్ యాప్" విధానంలో ప్రజలందరికీ ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు.

# పదవి కోసం మోదీకి రేవంత్ భజన

(మొదటి పేజీ తరువాయి)


హైదరాబాద్: సీఎం రేవంత్ తన పదవిని, ఆస్తులను కాపాడుకొనేందుకే ప్రధాని మోదీకి భజన చేస్తున్నాడని..ఢిల్లీకి పోయివచ్చిన తర్వాత ట్రెండ్ మార్చాడని.. కిషన్‌రెడ్డి, ఆ పార్టీ రాష్ట్రనాయకులపై అదేపనిగా విమర్శలు గుప్పిస్తూ బీజేపీలో ఏటీం, బీటీం ఉన్నాయని చెప్పకనే చెప్తున్నాడని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఈ విషయం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి అర్థమైతుందో? లేదో?నని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ 15 నెలల పాలనలో రాష్ట్రం అన్నింటా అథోగతి పాలైందని, పాలన రివర్స్‌గేర్‌లో పోతున్నదని దుయ్యబట్టారు. సోమవారం తెలంగాణభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ ప్రమా దం ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని వి మర్శించారు. ఘటన జరిగి పదిరోజులైనా ప్ర భుత్వం వాస్తవాలను వెల్లడించకుండా ఎందు కు దాచిపెడుతున్నదని ప్రశ్నించారు. సీఎం పదిరోజుల తర్వాత ఘటనాస్థలానికి వెళ్లి చిల్లర మాటలు మాట్లాడాన్ని చూస్తే అసహ్య మేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసి అక్కను వెళ్లగక్కడం ఎందుకని నిలదీశారు. ఆయన దుబాయ్ వెళ్లడాన్ని తప్పుపడుతున్న రేవంత్‌రెడ్డి..అదే కార్యక్రమానికి మంత్రులు కూడా హాజరైన విషయాన్ని మరిచిపోవడం విడ్డూరమన్నారు. పదిరోజులైనా ఈ ప్రమాదానికి పరిష్కారం చూపకుండా బూతులు వల్లించడం రేవంత్‌కే చెల్లిందని దెప్పిపొడిచారు.

**శ్రీశైలం ఘటనపై పచ్చి అబద్ధాలు**

ఎస్ఎల్‌బీసీ ప్రమాదస్థలికి వెళ్లిన రేవంత్‌రెడ్డి కార్మికులను కాపాడే విషయంలో స్పష్టమైన ప్రకటన చేయకుండా బీఆర్ఎస్‌పై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. గతంలో శ్రీశైలం హైడల్ ప్రాజెక్టులో ప్రమాదం జరిగితే అప్పటి ప్రభుత్వం వే గంగా స్పందించిందని చెప్పారు. తాను విద్యు త్తు అధికారులతో కలిసి కొన్ని గంటల్లోనే వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. '24 గంటల్లోనే డెడ్‌బాడీలను కుటుంబసభ్యులకు అప్పగించినం. రూ. కోటి చొప్పున పరిహారం ఇచ్చి నం. బాధిత కుటుంబాల్లో ఒక్కొక్కరికి ఉద్యో గం కల్పించినం.. ఇది మా కమిట్‌మెంట్‌కు నిదర్శనం' అని చెప్పారు. రెండు మూడు నెలల్లోనే ప్రాజెక్టును పునరుద్ధరించామని గుర్తుచేశారు. ఇదేమీ తెలియకుండా ముఖ్యమంత్రి అడ్డదిడ్డంగా మాట్లాడి అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారని ఎద్దేవాచేశారు. ప్రాణాలకు తెగించి ప్రాజెక్టును రక్షించిన విద్యుత్తు అధికారులు, సిబ్బందిని అవమానించేలా మాట్లాడటం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పాలనలో వేసవిరాకముందే నీళ్లు, కరెంట్ కష్టాలు మొదలయ్యాయని జగదీశ్‌రెడ్డి వాపోయారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాత్రం రికార్డుస్థాయిలో కరెంట్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. సాగు, గృహాలకు 24 గంటల కరెంటు ఇస్తున్నట్టు రుజువుచేస్తే తాను రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. నాణ్యతలేని కరెంట్‌తో మోటర్లు కాలిపోతున్నాయని, పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కాళేశ్వరం నీటిని వినియోగించుకొనే అవకాశమున్నా పట్టించుకోవడం లేదని, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే నెపంతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నదని నిప్పులు చెరిగారు. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కాళేశ్వరం ద్వారా ఎత్తిపోతలపై దృష్టిపెట్టాలని సూచించారు. సమావేశంలో మాజీ ఎంపీ

# కూటమి ప్రభుత్వానికి ప్రభుత్వ టీచర్లు బాగా బుద్ది చెప్పారు: బొత్స

(మొదటి పేజీ తరువాయి)




ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి టీడీపీ, జనసేన,బీజేపీ కూటమికి చెంపదెబ్బ. టీడీపీ,జనసేన కూటమి పార్టీలకు చావుదెబ్బ తగిలింది. ఎల్లవేళలా మోసం పనిచేయదని తేలిపోయింది. అధికారం ఉందనే అహంకారంతో అరాచకాలు చేస్తున్న టీడీపీ, జనసేన,బీజేపీ సహా కూటమి పార్టీలకు విజ్ఞులైన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయులు గట్టి గుణపాఠం చెప్పారు. ప్రజాస్వామ్య విలువలను మరోసారి చాటిచెప్పారు. ఎన్నికల్లో హామీలిచ్చి ఓట్లేయించుకుని తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం నిలువునా మోసం చేసింది. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వారిని మోసం చేశారు. చంద్రబాబు చేసిన మోసాలను తిప్పికొడుతూ ఇవాళ గట్టి తీర్పు ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి విజయనగరం, ఉమ్మడి శ్రీకాకుళం, ఉమ్మడి విశాఖపట్నం..మూడు జిల్లాల నుంచి టీచర్లు పాల్గొన్న తీరు, వచ్చిన ఫలితం.. ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంతటి వ్యతిరేకత ఉందో తేటతెల్లం చేసింది'అని వ్యాఖ్యానించారు.

# కూటమికే జేజేలు!

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణా-గుంటూరు స్థానం నుంచి పోటీ చేసిన టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజా అనూహ్య మెజారిటీతో దూసుకెళుతున్నారు. రౌండు రౌండుకూ ఆయన మెజారిటీ పెరుగుతూ.. మొదటి ప్రాధాన్య ఓట్లతోనే 'రికార్డు గెలుపు' దిశగా సాగుతున్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల స్థానంలో టీడీపీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కూడా ఆధిక్యంలో కొనసాగుతున్నారు. మూడుసార్లు ఎమ్మెల్సీగా గెలిచిన, బలమైన అభ్యర్థిగా మరోమారు 'కృష్ణా-గుంటూరు' బరిలోకి దిగిన కేఎస్ లక్ష్మణరావుకు ఘోర పరాజయం ఎదురవుతోంది. జగన్‌తో అంటకాగడం, వైసీపీ పరోక్ష మద్దతే ఆయన కొంపముంచిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక... ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో 'కూటమి' మద్దతు ప్రకటించిన ఇద్దరు అభ్యర్థుల్లో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. ఏపీటీఎఫ్ నేత రఘువర్మ రెండోస్థానంలో నిలవగా... వైసీపీ పరోక్ష మద్దతు ప్రకటించిన యూటీఎఫ్ అభ్యర్థి విజయగౌరి మూడోస్థానానికి పరిమితమయ్యారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. ఆయన రెండో ప్రాధాన్య ఓట్లతో గెలుపొందారు. గత నెల 27న జరిగిన పోలింగ్‌లో 20,794 ఓట్లు పోలవ్వగా.. అందులో 659 చెల్లనవిగా గుర్తించారు. మిగిలిన 20,135 ఓట్లలో 50 శాతం కంటే ఒక ఓటు అదనంగా సాధించిన వారిని విజేతగా ప్రకటించాల్సి ఉంటుంది. అంటే 10,068 ఓట్లు రావాలి. అయితే తొలి ప్రాధాన్య ఓట్లలో శ్రీనివాసులు నాయుడికి 7,210, ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు 6,845, యూటీఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరికి 5,804 ఓట్లు లభించాయి. పోటీలో ఉన్న మిగిలిన ఏడుగురు అభ్యర్థులకు వంద కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించగా.. శ్రీనివాసులునాయుడికి 9,237 ఓట్లు, వర్మకు 8,527 ఓట్లు లభించాయి. ఇంకా శ్రీనివాసులునాయుడి ఎన్నికకు 831ఓట్లు అవసరమయ్యాయి. దీంతో రెండో స్థానంలో నిలిచిన రఘువర్మకు లభించిన ఓట్ల నుంచి రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించారు. దీంతో మ్యాజిక్ ఫిగర్‌కు అవసరమైన 10,068 ఓట్లు రావడంతో శ్రీనివాసులునాయుడిని విజేతగా ప్రకటించారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ భారీ మెజారిటీ దిశగా దూసుకెళ్తున్నారు. గత నెల 27న జరిగిన పోలింగ్‌లో 2,41,493 ఓట్లు పోలయ్యాయి. కౌంటింగులో నాలుగు రౌండ్లు ముగిసేటప్పటికి సమీప ప్రత్యర్థి పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుపై ఆలపాటి రాజేంద్రప్రసాద్ 38,491 ఓట్ల ఆధిక్యం సంపాదించారు. అన్ని రౌండ్లు పూర్తయ్యేసరికి మెజారిటీ లక్షకుపైగా చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ముందంజలో ఉన్నారు. సోమవారం అర్ధరాత్రి తొలి రౌండ్ పూర్తయ్యేసరికి ఆయన తన సమీప పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల రాఘవులుపై 10,705ఓట్ల ఆధిక్యంతో కొనసాగుతున్నారు. పేరాబత్తులకు 16,520ఓట్లు రాగా.. రాఘవులు5,815ఓట్లు పొందారు. మంగళవారం సాయంత్రం వరకు లెక్కింపు కొనసాగనుంది.

## శిరీష అనుమానాస్పద మృతి..



హైదరాబాద్: నగరంలోని మలక్‌పేటలో విషాదకర చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న జమున టవర్స్‌లో మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మృతురాలి భర్త వినయ్ కుమార్ గుండెపోటుతో చనిపోయిందని కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చాడు. దీంతో, ఆమె పేరెంట్స్ వచ్చే సరికే మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించే ప్రయత్నం చేయడంతో అనుమానం వ్యక్తమవుతోంది.వివరాల ప్రకారం.. కర్నూలుకు చెందిన సింగం శిరీషతో హైదరాబాద్‌కు వినయ్‌కు మధ్య 2017లో వీరికి వివాహం జరిగింది. వీరు మలక్‌పేట జమున టవర్స్‌లో నివాసం ఉంటున్నారు. అయితే, శిరీష అనుమానాస్పద స్థితిలో సోమవారం ఉదయం మృతి చెందారు. అనంతరం, భర్త వినయ్ కుమార్.. ఆమె గుండెపోటుతో చనిపోయిందని కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చాడు. ఈ క్రమంలో అత్తమామలు, మృతురాలి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరకముందే మృతదేహాన్ని సొంత గ్రామం శ్రీశైలం తరలించే ప్రయత్నం చేశారు.దీంతో, శిరీష కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. దోమలపెంటకు అంబులెన్సులో తరలిస్తుండగా సీసీ ఫుటేజ్ ద్వారా వాహనాన్ని గుర్తించి పోలీసులు మృతదేహన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మృతదేహంపై గాయాలు ఉండటంతో హత్య చేసి చంపి.. గుండెపోటుగా చెపుతున్నారని మృతురాలి కుటుంబ సభ్యులు మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

# గోదావరిలో తెలంగాణ నికర వాటా తేల్చాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నంత వరకూ వరద జలాలపై ఏపీ ప్రాజెక్టులకు అభ్యంతరం తెలుపుతాం. ఈ విషయంలో ఎటువంటి శషబిషలకు తావులేదు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గోదావరిపై తెలంగాణ నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనుమతులన్నీ వచ్చిన తర్వాత మిగతా వాటిపై ఏ నిర్ణయం తీసుకున్నా తెలంగాణ ప్రభుత్వానికి అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులన్నీ వచ్చిన తర్వాతే ఏపీ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం దాదాపు గంటపాటు సమావేశమయ్యారు.అనంతరం, మీడియాతో మాట్లాడారు. ఇటీవలే ప్రధాని మోదీని కలిసి గోదావరిపై ప్రాజెక్టులు, జలాల అనుసంధానం తదితర అంశాలపై వివరించాననే విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. "కృష్ణా నదీ పరీవాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే 30 శాతం మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. అందుకే, కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలి" అని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని కోరారు. తెలంగాణ వాటా నికర జలాలను తేల్చిన తర్వాతే గోదావరిపై ఏపీ నిర్మిస్తున్న ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా పరీవాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కేఆర్ఎంబీ పక్షపాత ధోరణితో ఏపీకి 66 శాతం, తెలంగాణకు 34 శాతం నీటిని కేటాయించిందని, ఫలితంగా, అనేక సంవత్సరాలుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం తమకు కేటాయించిన మొత్తానికి మించి నీటిని ఏపీ తరలించుకుపోతోందని ఆరోపించారు. ఇకపై ఏపీ తనకు కేటాయించిన వాటాకు మించి కృష్ణా నీటిని తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కృష్ణా ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలిమెట్రీ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని పునరుద్ఘాటించారు. "పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించాం. అయినా, అనుమతులు ఇవ్వడానికి ఆలస్యం చేస్తున్నారు. అలాగే, సీతారామ ఎత్తిపోతలు, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు కూడా అనుమతులు ఇవ్వలేదు. కానీ, న్యాయస్థానాల పరిధిలో ఉన్న అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారు. సీతారామ, సమ్మక్క సాగర్‌లకు సీడబ్ల్యూసీ, సాంకేతిక సలహా మండలి అనుమతులు ఇప్పించాలి" అని కోరారు. పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం బనకచర్ల పథకానికి రూపకల్పన చేసిందని, దీనికి సీడబ్ల్యూసీ, జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ అనుమతుల్లేవని తెలిపారు. అపెక్స్ కౌన్సిల్లోనూ దీనిపై ఎటువంటి చర్చ జరగలేదని గుర్తు చేశారు. గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి తేల్చి చెప్పారు. పాలమూరు, సీతారామ, మొడికుంటవాగు, చనాఖా కొరటా, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు ఏఐబీపీ కింద ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.సమ్మక్క సాగర్, సీతారామ సహా ఇతర ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదని, అలాంటప్పుడు గోదావరిలో అదనపు నీళ్లున్నాయని, సముద్రంలో కలిసే ఆ నీళ్లను ఉపయోగించుకుంటామని ఆంధ్రప్రదేశ్ చెప్పడం సరికాదని సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. "తెలంగాణలో శాశ్వత ప్రాజెక్టులకు పూర్తిస్థాయి కేటాయింపులు జరిగిన తర్వాతే.. వరద జలాలు ఉన్నాయా? లేదా అనేది లెక్క తేలుతుంది. గోదావరిపై నిర్మిస్తున్న తెలంగాణ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాతే ఇతర ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. సమ్మక్క బరాజ్, సీతారామ ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ తుది అనుమతి రాలేదు. వాటిపై ఏపీ అభ్యంతరాలు చెబుతోంది. సముద్రంలో కలుస్తున్న గోదావరి వరద జలాలను బనకచర్ల ద్వారా కృష్ణా బేసిన్‌కు తరలిస్తామని చెబుతోంది. అలాంటప్పుడు తెలంగాణ ప్రాజెక్టులపై ఎందుకు అభ్యంతరాలు చెబుతోంది" అని ప్రశ్నించారు. గతంలో జరిగిన పొరపాటు కారణంగా కృష్ణా జలాల్లోని 811 టీఎంసీల్లో ఏపీ 512 టీఎంసీలు వినియోగిస్తుంటే.. తెలంగాణ కేవలం 299 టీఎంసీలకే పరిమితమైందని, తెలంగాణ ప్రాజెక్టులు పూర్తికాకపోవడమే దీనికి ప్రధాన కారణమని చెప్పారు. గోదావరి వరద జలాల లెక్క తేలిన తర్వాత తమ ప్రాజెక్టులకు సంబంధించి ఏపీ డీపీఆర్‌లు ఇవ్వాలని, వాటిపై చర్చ జరిపి తమ అభ్యంతరాలను చెబుతామని తెలిపారు. కృష్ణా నది విషయంలో ఏ సమస్యనైతే ఎదుర్కొంటున్నామో, అలాంటి సమస్యనే గోదావరి విషయంలోనూ ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా లేమని తేల్చి చెప్పారు.

# బీజేపీ, పీఆర్‌టీయూకు చెరొకటి

సమీప ప్రత్యర్థి అయిన సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిపై 5,521 ఓట్ల మెజారిటీతో శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించారు. శ్రీపాల్‌రెడ్డికి 13,969 ఓట్లు రాగా, నర్సిరెడ్డికి 8,848 ఓట్లు వచ్చాయి. శ్రీపాల్‌రెడ్డి గెలిచినట్టుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం రాత్రి ప్రకటించారు.

**మొదటి నుంచీ ఆధిక్యంలోనే...**

పీఆర్‌టీయూ%-%టీఎస్ బలపరిచిన అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి మొదటి నుంచీ ఆధిక్యంలోనే కొనసాగారు. నల్లగొండలోని ఆర్జాలబావిలో ఉన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాముల్లోని స్ట్రాంగ్ రూమ్‌లో కౌంటింగ్ నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి బ్యాలెట్ బాక్సులను తీసుకొచ్చి కౌంటింగ్ హాలులో 25 టేబుళ్లపై మొదట కట్టలు కట్టే ప్రక్రియ చేపట్టి 11 గంటల వరకు పూర్తి చేశారు. అనంతరం కౌంటింగ్ ప్రారంభించారు. సాయంత్రం 3 గంటల వరకు మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యింది. మొదటి ప్రాధాన్యతలో శ్రీపాల్‌రెడ్డి అత్యధికంగా ఓట్లు సాధించారు. ఆయనకు 6,035 ఓట్లు లభించగా, ద్వితీయస్థానంలో 4,820 ఓట్లతో అలుగుబెల్లి నర్సిరెడ్డి నిలవగా, మూడో స్థానంలో 4,437 ఓట్లు పొంది గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి నిలిచారు. ఆ తర్వాత పూల రవీందర్ 3,115 ఓట్లతో నాలుగో స్థానంలో, బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డి 2,289 ఓట్లు సాధించి ఐదో స్థానంలో నిలిచారు. సుందర్‌రాజ్ యాదవ్ 2,040 ఓట్లతో ఆరో స్థానంలో ఉన్నారు. మిగిలిన అభ్యర్థుల్లో ఒక్కరు మినహా మిగిలిన వారంతా 500 లోపు ఓట్లు వచ్చినవారే ఉన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా, 24,135 ఓట్లు పోలయ్యాయి. అందులో 499 ఓట్లు చెల్లలేదు. 23,641 ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. అయితే చెల్లిన ఓట్లలో సగానికి ఒకటి ఎక్కువగా పరిగణనలోకి తీసుకొని 11,821 ఓట్లు గెలుపు కోటాగా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి నిర్ణయించారు. మొదటి ప్రాధాన్యత కోటా ఓట్లు ఎవరికి రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను ఎలిమినేట్ చేస్తూ ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. అలా 14 మందిని ఎలిమినేషన్ చేసి ఓట్లు లెక్కించడంతో శ్రీపాల్‌రెడ్డికి 6,165 ఓట్లు రాగా, నర్సిరెడ్డికి 4,946 ఓట్లు, హర్షవర్ధన్‌రెడ్డికి 4,596 ఓట్లు, పూల రవీందర్‌కు 3,249 ఓట్లు, సరోత్తంరెడ్డికి 2,394 ఓట్లు వచ్చాయి. ఆ తర్వాత తక్కువగా ఓట్లున్న సుందర్‌రాజును ఎలిమినేట్ చేసి 15వ రౌండ్ ఓట్లు లెక్కించారు.

ఇందులో శ్రీపాల్‌రెడ్డి ఓట్లు 6,916కు పెరిగాయి. ఆ తర్వాత బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డిని ఎలిమినేట్ చేసి 16వ రౌండ్‌లో ఓట్లు లెక్కించారు. ఇందులో శ్రీపాల్‌రెడ్డి ఓట్లు 7,673కు చేరుకున్నాయి. ఆ తర్వాత పూల రవీందర్‌ను ఎలిమినేట్ చేసి 17వ రౌండ్ ఓట్లు లెక్కించగా, శ్రీపాల్‌రెడ్డి 9,021 ఓట్లకు చేరుకున్నారు. ఆ తర్వాత మూడో స్థానంలో ఉన్న హర్షవర్ధన్‌రెడ్డిని ఎలిమినేట్ చేసి ఓట్లు లెక్కించారు. ఇందులో శ్రీపాల్‌రెడ్డికి 11,099 ఓట్లు లభించగా, నర్సిరెడ్డికి 8,448 ఓట్లు లభించాయి. నర్సిరెడ్డికి వచ్చిన మొదటి ప్రాధాన్యత ఓట్లలోని రెండో ప్రాధాన్యత ఓట్లను కూడా లెక్కించి.. శ్రీపాల్‌రెడ్డి గెలిచినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ప్రకటించారు.

**కరీంనగర్‌లో కమల వికాసం**

కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాన్ని ముందు నుంచీ ఊహించినట్టుగానే బీజేపీ కైవసం చేసుకుంది. ఉదయం 8 గంటలకే ఓట్ల లెక్కింపు ప్రారంభమైనా.. అధికారులు జాప్యం చేయడం వల్ల ఓట్ల వడబోత తీవ్ర ఆలస్యమైంది. దీంతో సాయంత్రం 7 గంటలు దాటాక టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. రాత్రి 9.30 గంటలకు ఫలితం తేలింది. నియోజకవర్గ పరిధిలో మొత్తం 27,088 ఓట్లకుగాను.. 25,041 ఓట్లు పోల్ అయ్యాయి. అందులో 24,144 ఓట్లు చెల్లుబాలు అయ్యాయి. 897 ఓట్లు చెల్లలేదని అధికారులు ప్రకటించారు. గెలుపు కోటాగా 12,073 ఓట్లను నిర్ధారించారు.

3
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
మంగళవారం 4-3-2025





## విత్తనశుద్ధి నాణ్యమైన దిగుబడికి పునాది

కొండపి అస్త్రం ప్రతినిధి : ప్రకృతి వ్యవసాయం లో విత్తనసుద్ధి చేసిన విత్తనాలు నాటితే నాణ్యమైన దిగుబడి వస్తుందని జిల్లా ప్రజా భాగస్వామ్య వ్యవసాయ డీపీఎం వి. సుభాషిణి అన్నారు. సోమవారం సుభాషిణి ఆధ్వర్యంలో స్థానిక ఆర్బికేలో 20 రకాల విత్తనాలతో విత్తన శుద్ధి చేసి100 పిఎండిఎస్ కిట్లను తయారు చేశారు.రావుల కొల్లు గ్రామంలో వరిచేలో ఒక ఎకరానికి 20 రకాల విత్తనాలతో 20 కేజీలను పిఎండిసి వేశారు . ఈ పీఎండిఎస్ విత్తనాలు నేలలో చల్లటం వల్ల తొలకరి వర్షాలకు నేలలో విత్తనాలు పెరిగి వానపాములు నేలను సారవంతంగా తయారు చేస్తాయని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ మనోజ్, ఎంటి ఎస్తేర్ , యూనిట్ ఇన్చార్జ్ మందాకిని, మాధవ,ఐ సి ఆర్ పి లు జోత్స్న ,మాలకొండయ్య, గౌతమి, వి ఏ ఏ వెంకట నారాయణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి ఎనిమిది మంది అరెస్ట్



కొండిపి అస్త్రం ప్రతినిధి: పేకాట స్థావరంపై పోలీసుల దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి సోమవారం సాయంత్రం 04.00 గంటల సమయంలో కొండపి సర్కిల్ సీఐ ఆధ్వర్యంలో కొండపి పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి ప్రేమ్ కుమార్ వారి సిబ్బంది కలసి పెరదేపి, ముప్పరాజు పాలెం గ్రామాల మధ్య ఉన్న పొలాల లో పేకాట ఆడుతున్న 8 వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 16,170/-రూపాయలను స్వాదీన పరుచుకొని వారిని కోర్టు లో హాజరు పరిచమని ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు.

## శివలింగాన్ని తాకిన సూర్యకిరణాలు

### భక్తులతో నిండిపోయిన ఆలయం



ప్రకాశం జిల్లా అస్త్రం ప్రతినిధి: ప్రకాశం జిల్లా చీమకుర్తి గ్రామంలోనీ శ్రీ గంగా పర్వత వర్ధిని దేవి సమేత శ్రీ సాక్షి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి తరువాత శివాలయంలో ఉన్న శివలింగాన్ని సూర్యకిరణాలు తాకాయి.ప్రతి సంవత్సరం లానే ఈ ఏడాది శివరాత్రి మాసం అనంతరం శివాలయంలోని స్వామివారి లింగరూపాన్ని ఆ సూర్య భగవానుడి కిరణాలను తాకటం చాలా సంతోషంగా ఉంటుందని ఆలయ పండితులు రాఘవేంద్ర శర్మ, తెలిపారు ఈ అపురూప దృశ్యాన్ని తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా శివాలయానికి తరలివచ్చారని తెలిపారు. ప్రతి ఒక్కరు హరి నామ స్మరణ చేస్తూ ఉంటే వారి కుటుంబం, ఊరు సుఖ సంతోషాలతో, పాడిపంట, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లుతుందని తెలిపారు.





## చికెన్ వ్యాపారుల పాలిట వరం

# బర్డ్ ఫ్లూ...

**తగ్గిన కొనుగోలు.. నేటి మాంసం రేపటికి విక్రయం!!!?**

**నిల్వ చేసి విక్రయిస్తున్న వ్యాపారులు?**

**నిబంధనలకు విరుద్ధంగా మేక మాంసం విక్రయాలు!!!**

**చోద్యం చూస్తున్న అధికారులు!!!**

ఇటీవల కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి కోళ్లు మృతి చెందిన సంగతి విధితమే. కోళ్ల సంగతి ఎలా ఉన్నా కోడి మాంసం విక్రయాలు చేస్తున్న వ్యాపారులకు ఈ వ్యాధి కనకవర్షంగా మారిందనక తప్పదు. కొన్ని ప్రాంతాల్లో వ్యాధి సోకి కోళ్లు మృతి చెందితే ఆ కోళ్లను విక్రయించరాదని ఆ ప్రాంతంలో నిషేధాన్ని ప్రభుత్వం విధించింది. దీంతో కోడి మాంసం విక్రయాలు గానియంగా తగ్గాయి.



అస్త్రం న్యూస్ డస్క్: ఇటీవల కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి కోళ్లు మృతి చెందిన సంగతి విధితమే. కోళ్ల సంగతి ఎలా ఉన్నా కోడి మాంసం విక్రయాలు చేస్తున్న వ్యాపారులకు ఈ వ్యాధి కనకవర్షంగా మారిందనక తప్పదు. కొన్ని ప్రాంతాల్లో వ్యాధి సోకి కోళ్లు మృతి చెందితే ఆ కోళ్లను విక్రయించరాదని ఆ ప్రాంతంలో నిషేధాన్ని ప్రభుత్వం విధించింది. దీంతో కోడి మాంసం విక్రయాలు గానియంగా తగ్గాయి. అనేకచోట్ల కోడి మాంసం పేరు చెబితే భయపడే పరిస్థితి ఏర్పడింది. కానీ ఇదే అదునుగా భావించి కోడి మాంసం విక్రయదారులు కోళ్లను కోయడం విక్రయించడం మిగిలిన పోయిన వాటిని ఫ్రిడ్జ్ లలో నిల్వ ఉంచి మరుసటి రోజు విక్రయిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. కొంతమంది అయితే రెండు మూడు రోజులు నిల్వ ఉంచి మరి విక్రయాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అనేక చోట్ల డాబాలు రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో అధికంగా ఉండడంతో మద్యం ప్రియులకు మాంసం ముక్క తప్పనిసరి ఏర్పడింది. ఇదే అతను గా భావించి కోళ్ల విక్రయదారులు ఎటువంటి పరీక్షలు లేకుండా చనిపోయిన కోళ్లను సైతం తయారు చేసి దాబాలకు రెస్టారెంట్లకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు అందిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. మాసం దుకాణాలు ఏర్పాటు చేసినవారు పశుసంవర్ధక శాఖ వైద్యునిచే కోళ్లను మేకలను పరీక్షలు చేయించి వైద్యుని ధృవీకరణతో విక్రయాలు జరపాలి. కానీ ఎటువంటి పరీక్షలు లేకుండా నచ్చిన మేకను తీసుకువచ్చిన కోళ్లను కోసి విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారనే అభిప్రాయాలు లేకపోలేదు. అనేక చోట్ల మటన్ దుకాణాలు నిర్వహిస్తున్న వారు కోసే మేకలను గొర్రెలను ఆ ప్రాంత పశువైద్యాధికారి చే పరీక్షలు చేయించి అనారోగ్యం లేని మంచి వాటిని కోసి విక్రయించాల్సి ఉంది. అయితే వైద్యుడు ధృవీకరించినట్లు ముద్ర కలిగిన అనుమతి విక్రయ సాల వద్ద ఉంచాల్సి ఉంది. కానీ అటువంటివి ఏమీ లేకుండా చౌకగా వస్తున్న అనారోగ్యానికి గురైన మేకలను పొట్టేళ్లను కొనుగోలు చేసి కేజీ 800 నుండి 1000 రూపాయల వరకు విక్రయాలు చేస్తూ కాసులు అర్జిస్తున్నారు. ఆయా పంచాయితీల్లో కోడి మాంసం మేక మాంసం చేపల విక్రయాలు జరుగుతున్న చోట్లకు సానిటరీ ఇన్స్పెక్టర్, లేదా పంచాయతీ కార్యదర్శి తరచు పర్యవేక్షించాల్సి ఉంది. నాణ్యమైన విక్రయిస్తున్నారా లేదా పాడైపోయినవి చెడిపోయినవి విక్రయిస్తున్నారా అనే కోణంలో పరిశీలించి నాణ్యమైన మాంసాహార ఉత్పత్తులు విక్రయించేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మామూల్ల మత్తులో మునిగిపోయి పట్టించుకోవడంలేదని విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోడి మాంసం, మేక, పొట్టేలు మాంసాలు, చేపలు నాణ్యమైన విక్రయించేలా చూడాలని నిల్వ ఉంచి విక్రయాలు జరిపే వారిపై చర్యలు తీసుకొని నాణ్యమైన మాంసాల విక్రయించల చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## బాలికల హక్కులు పరీక్షించాల్సిన బాధ్యత అందరిది

### జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా






ఒంగోలు అస్త్రం ప్రతినిధి : బాలికలు స్వేచ్ఛగా ఎదిగేలా వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా సోమవారం ఒంగోలులోని ప్రభుత్వ ఆసుపత్రి (రిమ్స్) నుంచి నెల్లూరు బస్టాండు సెంటర్ వరకూ నిర్వహించిన క్యాండిల్ ర్యాలీని ఆమె ప్రారంభించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో మహిళలు, నర్సింగ్ కాలేజీ విద్యార్థినులు సుమారు 1000 మంది వరకు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఒక ఇతివృత్తంతో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ' బాల్యవివాహాల రహిత ప్రకాశం జిల్లా ' ఆవిష్కరణ కోసం ప్రజలలో చైతన్యం కలిగించేలా ఈ క్యాండిల్ ర్యాలీని చేపట్టినట్లు తెలిపారు. కనీసం 18 ఏళ్లు నిండే వరకూ ఆడపిల్లలకు వివాహం చేయకుండా వారినిచదివించాలని తల్లిదండ్రులకు కలెక్టర్సూచించారు. బాల్యవివాహం చేసుకోబోనని ప్రతి ఆడపిల్ల కూడా సంకల్పం తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. బాలికల ఆరోగ్యము, హక్కులను కాపాడేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్, పలువురు సి.డి.పి.ఓ.లు, అంగన్వాడి వర్కర్లు, ఆశాలు, ఏ. ఎన్.ఎం.లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
మంగళవారం 4-3-2025

# కనిగిరి సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ఉగ్ర

## అక్రమ వెంచర్ల విద్యుత్ కనెక్షన్ పై ప్రత్యేకంగా మాట్లాడిన ఎమ్మెల్యే



**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతంగా పేరెన్నిక గన్నా కనిగిరి నియోజకవర్గం లో నెలకొన్న పలు సమస్యలపై కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం శాసనసభలో తన గళ్లాన్ని వినిపించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ %-% 35 వేలు, గృహ లకు ఒక లక్ష వరకు కనెక్షన్ లు ఉన్నాయని తెలిపారు. ఎంతో కాలంగా అగ్రికల్చరల్ లో 329 మంది రైతులు ఉన్నారనీ, జిల్లాలో సుమారు 4000 మంది వరకు పెండింగ్ లో ఉండగా, వీరంతా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కొరకు ఇప్పటికి ఎదురు చూస్తున్నారన్నారు. మా ప్రాంతం లో నీటి సమస్య ప్రధానంగా వున్నదన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉంటంతో రైతులు బోర్లుపైనే ఆధారం పడవలసి వస్తుందన్నారు. విద్యుత్ కనెక్షన్ కోసం నగదు చెల్లించినా అధికారులు కనెక్షన్లు ఇవ్వడం లేదనీ, రైతులకు వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వడం లేదు కానీ అక్రమ వెంచర్లుకు మాత్రం విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారు. రైతుల పొలాల్లో ట్రాన్స్మర్స్ కాపర్ తీగ దొంగతనాలు జరిగితే, .పోలీసు కేసుల నిర్లక్ష్యం వలన కూడా ట్రాన్స్ఫార్మర్స్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని తెలిపారు. ఇప్పటికయినా సమస్యపై చొరవ చూపాలని శాసనసభ లో కోరారు . ప్రకాశం జిల్లా వెనుకబడిన క్షామ పీడిత ప్రాంతం కావడం తో త్రాగు నీరు, సాగు నీటి సమస్య ఎక్కువ గా పట్టి పీడిస్తుందన్నారు.కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ విడిత ప్రాంతమని, అందుకోసం నియోజకవర్గంలో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు తో పాటు, రాయితీ అందేలా చూడాలని ఈ సందర్బంగా నియోజకవర్గ ప్రజల తరఫున తాను కోరుతున్నానన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పథకాలను గడపగడపకు తీసుకెళ్దాం

**పోతుగుంట రమేష్ నాయుడు**







**ఒంటిమిట్ట అస్త్రం ప్రతినిధి :** ఒంటిమిట్టలోని హరిత హెూటల్ లో బిజెపి మండల విస్తృత కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు ఉత్తర రాజు భాను ప్రకాష్ రాజా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ, విస్తృతస్థాయి మండల కార్యవర్గం శక్తి కేంద్ర ఇన్చార్జిలు నియమించుకొని కేంద్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి అందరినీ భాగస్వామ్యం చేయాలని, పథకం వచ్చిన వారికి ఇది కూటమి ప్రభుత్వపథకం అని చెప్పి రానివారికి వచ్చేటట్టు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలో మీరందరూ భాగస్వామ్యం అయినందుకు గర్వించ దగ్గ విషయమని, అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే రాష్ట్రం 9 నెలల్లోనే కేంద్రం అనేక రకాల అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగిందని, పోలవరానికి నిధులు విశాఖ స్టీల్ ప్లాంట్ నిధులు అనేక జాతీయ రహదారులు కొత్త పరిశ్రమలు ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మూడు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టడం జరిగిందని ఇలాగే రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందడానికి ఎక్కువ మంది యువతకు మహిళలకు ఉపాధి కల్పించడానికి అనేక రకాల కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. వాటన్నిటిని ప్రజలకు తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించి ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే విధంగా పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, ప్రధాన కార్యదర్శి పేరూరు కొండయ్య, బిజెపి నాయకులు గురూజీ వర్మ, సుబ్బారెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

## బంగారు బాల్యం పై కొవ్వొత్తుల ర్యాలీ

**సంతనూతలపాడు అస్త్రం ప్రతినిధి:** సంతనూతలపాడు లొ సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బంగారు బాల్యం పై కొవ్వొత్తులు ర్యాలీ, ప్రతిజ్ఞ, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 8న జరిగే మహిళా దినోత్సవ వారోత్సవాలు లొ భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి.నాగలక్ష్మి, ఆర్.పార్వతి బాయ్, వెలుగు ఏపిఎం. టి. బాబురావు, సీసీలు. శ్రీనివాసులు, రామాంజనేయులు, ఈ.వో.ఆర్ డి. ఎం. రమణమ్మ, మండల పరిషత్ ఏవో ఈదర విజయలక్ష్మి, ఎన్ఆర్ఇజిఎస్ మండల ఏపీవో వాసంతి, మండల పరిషత్, వెలుగు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. మద్దిపాడు ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ ఆర్. ఇ మాంజలి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# వ్యవసాయ అధికారులకు సమీక్ష సమావేశం





**సంతనూతలపాడు అస్త్రం ప్రతినిధి:** సంతనూతలపాడు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ లో సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల వ్యవసాయ సిబ్బంది, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది తో సమీక్ష సమావేశం ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్ బాబు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ రబీ సీజనులో పొలం సాగు చేసి యుండి ఇంకా ఈ పంట నమోదు, ఈకేవైసీ పూర్తి కాకుండా మిగిలి ఉన్న రైతులకు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.పంట కోత ప్రయోగాలు సకాలంలో జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. రైతు వారి రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ముందుగా భూ యజమానులు, భూ రికార్డులు సరిగా ఉన్న రైతులను గుర్తించి వారికి వెంటనే రైతు వారి రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలని తెలిపారు. పీఎం కిసాన్ సంబంధించిన ఈ కేవైసీ రైతు స్వతహాగా చేసుకున్న రిజిస్ట్రేషన్లు పరిశీలించి వాటిని కూడా పూర్తి చేయాలని తెలియజేశారు. రైతు సేవ కేంద్ర పరిధిలో ఉన్న రైతులకు భూసార పరీక్ష ఆవశ్యకత మరియు ఉపయోగాలు గురించి అవగాహన కల్పించి,మట్టి నమూనాలు తీయు విధానం గురించి వివరించి,తీసిన మట్టి నమూనాలను భూసార పరీక్ష కేంద్రం, ఒంగోలునకు చేర్చవలెనని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు చీమకుర్తి మండలాలవ్యవసాయాధికారులు పి.పావని, డి.వి.భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్ వెంకటరావు, కె.వి.సుబ్బారెడ్డి, పి.వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్ల కేటాయించాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బంకా



**సంతనూతలపాడు ఆశ్రమం ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరించి ఆంధ్రకేసరి యూనివర్సిటీ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు డిమాండ్ చేశారు. సంతనూతలపాడు మండల పేర్నమిట్టలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలను సవరించాలని కోరుతూ జరిగిన నిరసన కార్యక్రమంలో బంకా సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 3.22 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఇది కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని అన్నారు. బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లాను విస్మరించిందని ఆయన విమర్శించారు. వెనుకబడ్డ ప్రకాశం జిల్లా అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కి 100 ఎకరాలు కేటాయించిన భవన నిర్మాణాలకు నిధులు కేటాయించక పోవడం కారణంగా పేర్నమిట్టలో క్లాసులు ప్రారంభం కాలేదని, వెంటనే 50 కోట్ల రూపాయలు కేటాయించి భవన నిర్మాణాలు ప్రారంభించి క్లాసులు ఇక్కడే ప్రారంభించాలని ఆయన కోరారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి వెలిగొండ ప్రాజెక్టు ఎన్నికల హామీగా మాత్రమే కొనసాగుతుందని విమర్శించారు. 30 సంవత్సరాల నాడు ప్రారంభించిన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడంలో ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయన్నారు . ప్రాజెక్టు పూర్తి కావాలంటే 4000 కోట్లు అవసరం.ఈ బడ్జెట్ లో 2000 కోట్లుకేటాయిస్తేనే మొదటి స్వరంగం నుండి నీళ్లు రావటానికి అవకాశం ఉంది. కానీ 309 కోట్లు కేటాయించి ప్రజల కల్ల నీళ్ళు తుడవడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ప్రజలకు, మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను ఈ బడ్జెట్లో విస్మరించారన్నారు. వెంటనే ఉచిత బస్సు ప్రారంభించాలని, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇవ్వాలని,నిరుద్యోగ భృతికి ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరల స్థిరీకరణ నిధి 300 కోట్లు కేటాయించారు, ఇవి వ్యవసాయ రంగాన్ని కాపాడటానికి సరిపోవని 3000 కోట్లకు పెంచాలని కోరారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి అన్ను వెంకట సుబ్బారావు నాయకులు దాసరి చిన్నబాబు, ఉంగరాల రామకృష్ణ ,తుళ్లూరు సుబ్బారావు, కోడూరి రామకృష్ణారెడ్డి, పొత్తూరి చిన్న శేషయ్య, కైలా అవినాష్ ,లక్కు తిరుపతయ్య పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా ర్యాలీ

**సంతనూతలపాడు అస్త్రం ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సంతనూతలపాడు మండలం పెర్ణమిట్ట 42వ డివిజన్ శాంతినగర్ లో సోమవారం ఐసిడిఎస్ పెర్ణమిట్ట సెక్టార్ సూపర్వైజర్ రమా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ, చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం. సరస్వతి, మహిళా పోలీస్ సింగమ్మ, అంగన్వాడీ టీచర్లు రమా, కామేశ్వరి, తల్లులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం

# అస్త్రం

T/AP/2024/0304/1072/41

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com





## ముసిరిపాడు లో మంచినీటి సమస్యపరిష్కరించండి

హుకుంపేట :అస్త్రం ప్రతినిధి: వేసవి కాలం కావడంతో గిరిజనులకు మంచినీటి కష్టాలు పెను సవాలుగా మారాయి. హుకుంపేట మండలంలో ని ముసిరిపాడు లోని మంచినీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కొండ కాలువల ద్వారా గ్రామంలో ఇంటింటికి ఏర్పాటు చేసిన కొళాయిల్లో వారం రోజులుగా సరిగ్గా మంచినీరు రాకపోవడంతో ఇబ్బందులుఎదుర్కొంటున్నామని గిరిజనులు ఆవేదన వ్యక్తపరిచారు. అధికారులు స్పందించి ముసిరిపాడులో నెలకొన్న మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు.



## ఘనంగా వేణుగోపాల స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట...

**కే కోటపాడు, అస్త్రం ప్రతినిధి :** అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలంలోని సింగన్న దొరపాలెం గ్రామంలో వెలసిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా సోమవారము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు తెల్లవారు 5:00 నుండి పూజా కార్యక్రమాలు నిర్వహించారు . ఉదయం నుంచి భక్తులు చేరుకొని పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. తప్పెట గుళ్ళు చిడతలు అందరినీ ఆకర్షించాయి. సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ నాయకులు( విశాఖ) భరిని కాన రామారావు, బాబురావు, సబ్బి శ్రీను, భరిణికన నరసింహమూర్తి, కాయిత సత్యనారాయణ, ఎలమంచిలి ధర్మారావు నంబరు అప్పారావు, పళ్ళ అప్పారావు, కాయిత రాంబాబు, ఎర్రి నాయుడు, ఉరిటి బద్రి యాదవ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయానికి అర్జీ ని సమర్పించిన గ్రామస్తులు



**దేవీపట్నం.అస్త్రం ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ముంపు లో గురైన మాతృశ్రీ గండి పోచమ్మ ఆలయ నిర్మాణం చేపట్టాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పనా శ్రీ నిగొందూరు గ్రామస్తులు, గండి పోచమ్మ దేవస్థానం అధికారులు కలిసి అర్జీని అందజేశారు.రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం లో సబ్ కలెక్టర్ కె ఆర్ కల్ప శ్రీని కలిసి పోలవరం ప్రోజెక్టు ముంపుకు దేవీపట్నం మండలం, గొందూరు గ్రామం లో శ్రీ గండి పోశమ్మ అమ్మవారి ఆలయం రక్షణ, అభివృద్ధి, పనులను ప్రారంభించి పూర్తి చేయించవలసిందిగా సబ్ కలెక్టర్ కల్పనా శ్రీ ని కోరారు. ఈ విషయంపై సబ్ కలెక్టర్ సానుకూల%శీ%గా స్పందించి రికార్డులను పరిశీలించి త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గండి పోచమ్మ ఈవో లక్ష్మీ కుమార్, గొందూరు గ్రామస్తులు,ఆలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ కే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో గాదే విజయం

**అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో గాదే శ్రీనివాసులు నాయుడు తన సమీప ప్రత్యర్థి పాకలపాటి రఘువర్మపై 365 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. పోటా పోటీగా జరిగిన ఎన్నికల లెక్కింపులో గాదె శ్రీనివాసులు విజయం సాధించడంతో తనకు మద్దతు ఇచ్చిన వారు సంబరాలు చేసుకుంటున్నారు.





## ప్రహరీ నిర్మించండి విద్యార్థుల రక్షణ కల్పించండి

**డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి:** అరుకు లోయ యండపల్లి వలస బాలికల గురుకుల పాఠశాల ఏకలవ్య ఏ పి ఆర్ పాఠశాలలకు ప్రహరీ లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రహరీ లేక విద్యార్థులు నియంత్రించడం కష్టంగా ఉందంటూ పాఠశాల సిబ్బంది తెలుపుతున్నారు.రెండేళ్ల క్రితం భారీ వర్షానికి ప్రహరీ కూలిపోయిందని ఇప్పటికి అధికారులు స్పందించి ప్రహరీ నిర్మించేందుకు చర్యలు తీసుకోలేదని విద్యార్థుల తల్లిదండ్రులతో ఆదివాసి గిరిజన సంఘం తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రహరీ నిర్మించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరారు.

## నవోదయం 2.0 ప్రారంభించిన ఎక్సైజ్ సీఐ





**వి మాడుగుల అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** వి మాడుగుల మండలం కొత్తవలస, లోవ గవరవరం గ్రామాల్లో నవోదయం 2.0 కార్యక్రమాన్ని మాడుగుల ఎక్సైజ్ సీఐ సిహెచ్ వి ఎస్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారారహిత ఆంధ్ర ప్రదేశ్ గా ఆంధ్రప్రదేశ్ ఉండాలని ప్రభుత్వ ఆకాంక్ష లో భాగంగా సోమవారం నుండి మాడుగుల మండలంలో కళాజాత ద్వారా, జిల్లా అధికారుల ద్వారా గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల్ని ఉత్తేజ పరచడం జరుగుతుందన్నారు. ఇందులో డిప్యూటీ కమిషనర్ డి శ్రీరామచంద్రమూర్తి, డిప్యూటీ కమిషనర్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, విశాఖపట్నం డి సుధీర్, అనకాపల్లి డిస్టిక్ ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ విమాడుగుల సిఐ సిహెచ్ వివిఎస్ ప్రసాద్, ఎస్ఐఎం శ్రీనివాసరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## కోర్టు వాయిదాకు హాజరుకాని వ్యక్తులకు 3 నాన్ బెయిల్ బుల్ వారెంట్ లు జారీ

**రోలుగుంట అస్త్రం ప్రతినిధి:** రోలుగుంట మండలం జానకిరామపురం గ్రామానికి చెందిన మాకిరెడ్డి సతీష్ పై గతంలో మూడు గంజాయి కేసులు నమోదు కాగా మూడు సంవత్సరాల నుంచి కోర్టు వాయిదాలకు హాజరు కానందువలన సదర్ కోర్టు వారు అతని పై 3 నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు.అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ కోటేశ్వరరావు రెండు బృందాలను ఏర్పాటు చేసి ముద్దాయి సతీష్ హైదరాబాదులో ఉన్నట్లు ఆచూకీ తెలుసుకొని అదుపులోకి తీసుకున్నారు.ముద్దాయి సతీష్ ను కోర్టు ముందు ప్రవేశపెట్టగా అతనికి రిమాండ్ ను విధించారు.ఎవరైనా కోర్టు వాయిదాలకు హాజరుకాని యెడల నాన్ బెయిల్ బుల్ వారెంట్ లను తీసుకొని వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపించడం జరుగుతుందని.వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రోలుగుంట సబ్ ఇన్స్పెక్టర్ పి.రామకృష్ణ తెలిపారు.

## మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన సీఐ

**కొయ్యూరు : అస్త్రం ప్రతినిధి :** కొయ్యూరు సీఐ పి వీ. రమణ ,ఎస్ ఐ కిషోర్ వర్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో విద్యార్థి, విద్యార్థునులకు ఎస్సే రైటింగ్ నిర్వహించి బహుమతులు అందజేశారు . విధ్యార్థులకు కొత్తగా వచ్చిన మోటార్ వాహన చట్టాలపై అవగాహన కల్పించారు.



సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com



# శంకుస్థాపన చేశారు నిర్మాణ మరిచారు



## రహదారికి నోచుకోని బచ్చల గొంది -

## 16 లక్షలు మంజూరైన నేటికీ ప్రారంభం కానీ పనులు

## తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలి

## జనసేన నేత ఊలం ఈశ్వరరావు





**జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి:** గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తే అధికారులు యుద్ధ ప్రాతిపదికన శంకుస్థాపనలు చేస్తున్నారు. అనంతరం నిర్మాణం జరుగుతుందా లేదా అన్నది మర్చిపోతున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజలు రహదారి నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందా తమ వెతలు ఎప్పుడు తప్పుతాయా అని ఎదురు చూడక తప్పడం లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలో నెలకొన్న సమస్యకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సంకాడ పంచాయతీ వసువాడ నుంచి మెట్టవీధి మీదుగా బచ్చలగొంది గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని జనసేన నాయకులు ఊలం ఈశ్వరరావు బచ్చలగుంది గ్రామాల గిరిజనులు కోరుతున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో వసువాడ గ్రామం నుంచి బచ్చలగొంది గ్రామం వరకు సిసి రహదారి నిర్మాణానికి 16 లక్షలు మంజూరైందని అయినా నేటికీ పనులు ప్రారంభం కాలేదని తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించి రహదారి కష్టాన్ని తీర్చాలని కోరారు. ఈ రహదారి పనులకు సంబంధించి శంకుస్థాపన చేసినా భూ వివాదం కారణంగా నేటి వరకు రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదన్నారు. అప్పట్లో ఈ రహదారికి భూ వివాదం ఉండి అది సద్దుమనిగిన రహదారి నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయని,ఈ మేరకు అధికారులు రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టి ఆయా గ్రామాల గిరిజనులు పడుతున్న కష్టాలను అధికారులు తీర్చాలని జనసేన నాయకులు ఈశ్వరరావు,బచ్చలగుంది గ్రామస్తులు కోరుతున్నారు.



## చంద్రబాబు మీది మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వం

తిరుపతి జిల్లా: చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రా? టీడీపీకి ముఖ్యమంత్రా? అని మాజీ మంత్రి ఆర్కే రోజా ప్రశ్నించారు. సోమవారం సత్యవేడు సబ్ జైల్లో ఉన్న తడకుపేట దళితులను ఆమె పరామర్శించారు. అనంతరం, ఆమె మీడియాతో మాట్లాడారు. 'ఆరేళ్ల క్రితం మాట్లాడితే ఇప్పుడు మనోభావాలు దెబ్బతున్నాయని పోసాని కృష్ణ మురళిని అరెస్ట్ చేయడం దారుణం. అక్రమంగా 111 కేసు పెట్టి ,అక్రమంగా ఇరికించారు. ప్రధాని నరేంద్ర మోదీని చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ దారుణంగా మాట్లాడలేదా? వాళ్లపై ఇదే దేశద్రోహం సెక్షన్లు కింద కేసు నమోదు చేయగలరా? అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులకు ఎటువంటి సహాయం చేయొద్దని చంద్రబాబు చెప్పడం హేయమైన చర్య. వైఎస్సార్‌సీపీ శ్రేణులు కట్టే పన్నులను ప్రభుత్వం తీసుకోవడం లేదా? వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసిన వాళ్లపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో వేస్తున్నారు. చంద్రబాబుకు ఎదురు మాట్లాడినా, ఆయన చేసిన తప్పును ఎత్తి చూపినా సహించలేకపోతున్నారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదు. మంచి ప్రభుత్వమని స్టిక్కర్లేసుకోవడం తప్ప, మొన్న పెట్టిన బడ్జెట్‌తో ఇది మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వమని రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. రెడ్‌బుక్ రాజ్యాంగంపై పెట్టిన శ్రద్ధ,మేనిఫెస్టో పైన ఎందుకు పెట్టడం లేదు? బటన్ నొక్కడానికి వైఎస్ జగన్ అవసరం లేదన్నారు. అదే బటన్‌ను చంద్రబాబు ఎందుకు నొక్కడం లేదు. చంద్రబాబు ఒక్క హామీని అమలు చేయలేదు. వైఎస్ జగన్ చేసిన ఏ ఒక్క హామీని ప్రజలకు చేరవేయడం లేదు


రెడ్‌బుక్ రాజ్యాంగంతో వైఎస్సార్‌సీపీ వాళ్లపై దాడులు చేయడం, అక్రమ కేసులతో రాష్ట్రాన్ని పాలిస్తామనుకుంటే రేపు అదే రిపీట్ అవుతుంది. వైఎస్ జగన్ వడ్డీతో సహా తిరిగిచ్చేస్తారు. వైఎస్సార్‌సీపీకి సహాయం చేయొద్దన్నారంటే ఆయన ఎంత దారుణమైన స్థితిలో ఉన్నారు .

## ఘనంగా ముగిసిన శ్రీశ్రీశ్రీ మత్స్య లింగేశ్వర స్వామి తీర్థ మహోత్సవము

### 1500వందల చరిత్ర గల మహిమగల దేవాలయం ప్రత్యేక పూజలు



**దుంబ్రిగుడ అస్త్రం ప్రతినిధి:** మండల కేంద్రంలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ మత్స్య లింగేశ్వరస్వామి తీర్ఢ మహోత్సవ ఘనంగా ముగిసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగూడ మండలంలోని కించమండ సమీపనగల శివ నగరంలో 1500 సంవత్సరాల పురాతనమైన చరిత్ర కలిగిన దేవాలయంలో పాలరాతిపై శివుడు కొలువై ఉన్నాడు. ప్రతి ఏటా మహాశివరాత్రికి ఆదివారం నాడు జాతర నిర్వహించి సోమవారం ఉదయం పూజలు జరుపుకుంటారు. ఈ తీర్థ మహోత్సవము ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆదివారం రాత్రి జాతర జరిగాక సోమవారం ఉదయం 5గంటల నుంచి దేవదేవుడిని ధూప దీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం భక్తులతో పోటెత్తి శివనామ స్మరణతో మారుమ్రోగిపోయింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి డాన్స్ బేబీ డాన్స్ తో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.







## మహిళా దినోత్సవ సందర్భంగా వ్యాసరచన పోటీలు

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కొవ్వూరు పట్టణంలో అల్లూరి నాగరత్నం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో విద్యార్థినిలకు మహిళా చట్టాలు వాటి విశిష్టతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి విశ్వం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల ఎనిమిదిన మహిళ దినోత్సవం సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేయబడతాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి విశ్వం తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే



**కొవ్వూరుఅస్త్రం ప్రతినిధి :** అసెంబ్లీ సమావేశాల్లో 2027 లో జరగబోయే గోదావరి పుష్కరాలపై కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సోమవారం బడ్జెట్ సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరల సమయంలో కొవ్వూరు శాసనసభ్యులు గోదావరి పుష్కరాలు కొవ్వూరు నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడారు. మహా కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలని. ఘాట్లు, పురాతన ఆలయాలు రోడ్లు, గోదారి నీరు ని కొవ్వూరు నియోజకవర్గం ప్రజలకు తాగునీరు గ అందించడానికి మరియు పలు అభివృద్ధి పనులు ఇప్పటినుంచి ప్రణాళిక రూపొందించాలని కొవ్వూరు రైల్వే స్టేషన్లో కరోనా ముందు ఆగే అన్ని రైళ్లు కొవ్వూరు రైల్వే స్టేషన్లో ఆగడానికి పరిమిషన్ ఇప్పించవలసిందిగా ఆయన కోరారు.

## రైతుల సమస్యల పై వినతి పత్రం ఇచ్చిన కొవ్వూరు ఎమ్మెల్యే



**కొవ్వూరుఅస్త్రం ప్రతినిధి :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా కొవ్వూరు నియోజవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సోమవారం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ని కలిశారు. కొవ్వూరు నియోజకవర్గం లోని పశివేదల, దోమ్మేరు, నందమూరు వేములురు గ్రామాలకు చెందిన రైతుల భూములకు సంంధించిన వక్ఫ్ బోర్డు ఈనామ్ 22(ఎ) సమస్యలను పరిష్కరించమని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని కలిసి రైతుల భూసమస్యలు పరిష్కరించమని కోరుతూ రైతుల వినతి పత్రం తో ప్రతిపాదనలు ఇచ్చి నియోజకవర్గం లోని రైతుల సమస్యల పరిష్కరించాలని ఆయన కోరారు.

7
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం 4-3-2025

# కనిపించని ఉపాధి... వలసలే గతి!!???

## రెండు నెలలుగా అందని ఉపాధి సొమ్ము!!!

## నిలుస్తున్న ఉపాధి పనులు!!!.. వలసలు పోతున్న కూలీలు!!!

## ఎన్నికల వల్ల నిధులు రాలేదన్న ఏపీవో గంగు నాయుడు!!!

## ఏదో మెసేజ్ వచ్చింది రేపు గుర్తు చేయండి చెబుతా... ఏపీవో!!!





**చీడికాడ అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జాతీయ ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయిలో కూలీలకు శాపంగా మారుతుందనక తప్పదు. పనులకు వెళ్లిన కూలి డబ్బులు పడటం లేదని భావించి కూలీలు వలస బాట పడుతున్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో ని పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో పాల్గొన్న కూలీలకు గత ఏడాది డిసెంబర్ 28 న కూలి డబ్బులు పడ్డాయని అనంతరం పడడం లేదని దీంతో కూలికి వెళ్ళినా ఫలితం కల్పించడం లేదని భావించిన కూలీలు పలుచోట్ల రెండు వారాల గా ఉపాధి పనులను విడిచిపెట్టారు. రెక్కాడితే గాని డొక్కాడని అనేక కుటుంబాలు ఉపాధి ద్వారా ఉపాధి లభిస్తుందని భావిస్తే కష్టం కనిపిస్తుంది కానీ ఫలితం వెంటనే లభించడం లేదని దీంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. కూలి డబ్బులు వస్తే ఇస్తామని కిరాణ కొట్ల వద్ద నిత్యవసర సరుకులు అరువులు తీసుకొని సమయానికి డబ్బులు ఇవ్వకపోవడంతో దుకాణ యజమాని డబ్బులు అడిగితే ఇవ్వలేని పరిస్థితి నెలకొందని దీంతో తమకు సకాలంలో కూలి అందేచోటకు వెళ్లక తప్పడం లేదని పలువురు కూలీలు అభిప్రాయాలు వ్యక్తపరిచారు. ఇటీవల కాలంలో తూర్పుగోదావరి జిల్లాలో మినుము పంట తీసేందుకు కూలీలు అవసరం అవడంతో ఈ ప్రాంతం నుండి కూలి పనులకు తరలి వెళ్తున్నారు. ఇటీవల ఒకేరోజు మూడు లారీల్లో సుమారు 500 మందికి పైగా కూలీలు వలస వెళ్లారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. నిత్యం ఏదో ఒక ఊరి నుండి మూటలు సర్దుకుని పడమట కూలి పనులకు తరలి వెళ్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. అక్కడ ఇరువురు వ్యక్తులకు రోజుకు 1400 ఇస్తున్నారని తెలిసి ఈ ప్రాంతాల నుండి అనేకమంది వలస బాట పడుతున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు నిర్వహిస్తున్న ఈ విధంగా తరలి వెళ్లడం చూస్తుంటే ఉపాధి హామీ పథకం అమలు ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. అయితే ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనులకు కూలీలకు సొమ్ము జమ కావడం లేదని చీటీ కాడ మండల ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం అధికారి గంగు నాయుడును సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఫోనులో సంప్రదించగా ఎన్నికల నియమావళి వల్ల నిధులు రాలేదని, ఒక్క చీడికాడ మండలమే కాదు రాష్ట్రమంతా నిలిచిందని, ఇప్పుడే ఏదో మెసేజ్ వచ్చిందని రేపు గుర్తు చేస్తే చెబుతానని సమాధానం చెప్పడం గమనార్హం. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న విలేకరులు ఒక సమస్యపై వివరణ కోరితే సమాధానం చెప్పకుండా రేపు గుర్తు చేస్తే సమాధానం చెబుతాను అనడం చూస్తుంటే అధికారులు ఎంత బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది.





# రామును పరామర్శించిన విహెచ్ పిఎస్ నేతలు

**చీడికాడ అస్త్రం ప్రతినిధి:** అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన వికలాంగుడు కంచి పాటి రాము ను వికలాంగుల హక్కుల పోరాట సమితి నేతలు సోమవారం పరామర్శించి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.చీడికాడ మండలంలోని తురువోలు గ్రామానికి చెందిన కంచి రాము వికలాంగుడు జీవనొపాధి నిమిత్తం తన ఇంటి వద్ద చిన్న బడ్డీ ఏర్పాటు చేసుకుని చిల్లర సామాన్లు విక్రయిస్తూ జీవిస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఆయన జీవనోపాధి అగ్నికి ఆహుతి కావడంతో జీవనోపాధి కోల్పోయాడు. అదే కాకుండా వికలాంగుడి బ్యాటరీ సైకిల్ పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గ వీహెచ్ పిఎస్, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, విహెచ్ పిఎస్ మండల కన్వీనర్ పాత్రిన శ్రీరామ్ మూర్తి, మాడుగుల నియోజకవర్గ కన్వీనర్ మతల అప్పలనాయుడు,సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు వి శ్రీను, సంఘం కార్యదర్శి లెక్కల గోవింద్, సభ్యుడు సంతోష్ వెళ్లి భరోసా కల్పించి ప్రభుత్వపరంగా సహకారమందే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# అగ్ని బాధితులకు అండగా ఆర్థిక సహాయం



**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** ప్రమాదవసత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు టిడిపి యువ నేత పాత్రిన సురేష్ ఆర్థిక సహాయాన్ని అందించారు. చీడికాడ మండలంలోని తురువోలు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో గ్రామానికి చెందిన కంచి పాటి రాము జీవనోపాధి అయిన బడ్డీ, చొక్కాకుల భగవంతులు కుటుంబానికి ఆసరాగా ఉన్న టిఫిన్ సెంటర్ అగ్నికి ఆహుతి అయిన సంఘటన విధితమే. ఈ ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి కట్టు బట్టలతో బాధితులు మిగలగా గ్రామానికి చెందిన టిడిపి నేత సురేష్ సొంత నిధుల నుండి ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున ఇరువురికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో సమానమే

**చింతపల్లి అస్త్రం ప్రతినిధి :** మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవము సందర్భంగా "లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో, పితృస్వామ్య నిబంధనలను సవాలు చేయడంలో పురుషుల అవసరము" అనే అంశము పైన చింతపల్లి పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లిలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారత్ సమక్షంలో వ్యాసరచన పోటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై . డిగ్రీ కాలేజీకి హాజరై వ్యాసరచన పోటీలను ప్రారంభించారు. ఈ వ్యాసరచన పోటీలను కళాశాల ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ కేజియా, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు పావని పర్యవేక్షించారు ఈ వ్యాసరచన పోటీలలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులు 65 మంది పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా ఎంపిక చేసి వారికి ఎస్సై ఎం.వెంకటరమణ ఎస్సై శ్రీ వెంకట్రావు చేతులు మీదుగా బహుమతులు అందజేసారు.ఈ వ్యాసరచన పోటీల్లో బెస్ట్ పెర్ఫార్మన్స్ కీ మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస పాత్రుడు సీనియర్ అధ్యాపకులైన డాక్టర్ వి రమణ, రవీంద్ర నాయక్ , జగదీష్ బాబు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.



# సాగుల ఘాటి రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

## దగ్ధమైన జీపు, ప్రయాణికుడు మృతి, మహిళ పరిస్థితి విషమం.

## మరో 10 మంది ప్రయాణికులు తీవ్ర గాయాలు.

## క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన స్థానికులు.





**జీకే వీధి అస్త్రం ప్రతినిధి:** సాగుల ఘాటి రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రాణుకులతో వెళ్తున్న జీపు సోమవారం దగ్ధమైన ఘటనలో ప్రయాణికుడు మృతి చెందిన సంఘటన కొత్త వీధి మండలంలో చోటు చేసుకుంది. చుట్టుపక్కల ప్రజలు అందించిన సమాచారం మేరకు సోమవారం గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీ పరిధిలోని ఎర్రగడ్డ గ్రామం నుంచి ఆర్ వి నగర్ వారపు సంతకు గ్రామానికి చెందిన జీపులో ప్రయాణికులు ప్రయాణమయ్యారు. సాగులు ఘాటి ఎక్కుతుండగా నాల్గవ మలుపు వద్ద బ్రేకులు ఫెయిల్ అయ్యింది. జీపును డ్రైవర్ చాకచక్యంగా అదుపు చేయాలని ప్రయత్నించినప్పటికీ జీపు ప్రయాణికులతో బోల్తాపడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. జీపులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ప్రాణాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఎర్రగడ్డ గ్రామానికి చెందిన మర్రి వెంకట్రావు 70 మంటలు తాకిడికీ అక్కడ అక్కడే మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన కొర్ర పెంగో (65) గాయపడి పరిస్థితి విషమంగా ఉంది. మరో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి క్షతగాత్రులను సంఘటన స్థలం నుంచి 108 వాహనంలో గూడెం కొత్తవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అధిక జనాభాతో ప్రయాణం చేయడం వల్లనే జీపు ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# 9న చింతూరులో రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం

## ఆదివాసీ జెఏసి



**చింతపల్లి అస్త్రం ప్రతినిధి:** ఈ నెల 9న చింతూరులో ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో ఆదివాసీలకు నెలకొన్న సమస్యలు,ఆదివాసీ హక్కులు మరియు చట్టాలను సక్రమంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం, అధికారులు,ఆదివాసీ హక్కులు,చట్టాల మీద పాలకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు,జిఓ నెం3 స్థానంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం తీసుకొని రావాలని,రాష్ట్రంలో గిరిజన సలహా మండలి ఏర్పాటు చేయాలని,పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయాలని పలు సమస్యలు పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర కమిటీ సమావేశంలో చర్చిస్తామని,ఈ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర చైర్మన్ డా.బాబురావు నాయుడు తో సహా రాష్ట్ర కమిటీ హాజరౌతారని మొట్టడం రాజబాబు తెలిపారు.

# గాంకొండ మల్లేశ్వరి ఉత్సవం సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్

**జీకే వీధి అస్త్రం ప్రతినిధి:** జీకే విధి మండలంలోని పెదవలస పంచాయతీ, రంపుల గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ గాం కొండ మల్లేశ్వరి అమ్మవారి 51 తీర్థ మహోత్సవములను ఈనెల 14,15,16,17 తేదీలలో అంగరంగ వైభవంగా జాతర కార్యక్రమం జరుపనున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ కంకిపాటి గిరిబాబు,కమిటీ సభ్యులు తెలిపారు.తీర్థ మహోత్సవ సందర్భంగా రంపుల గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు.ఈ టోర్నమెంట్ పాల్గొనేవారు గూడెం కొత్త వీధి మండల పరిధిలోని గ్రామాల క్రీడాకారులు మాత్రమే ఈ కింద తెలిపిన నెంబర్లను నరేష్ 7569260021,బాలు 9381910443, దొరబాబు 8688797162 లకు సంప్రదించి ఈనెల 10 లోగా పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.



8
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం 4-3-2025

# దండాలు మహాప్రభో..మాకు రోడ్డు వేయండి!



## వీరభద్రపేట గిరిజనులు నిరసన

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : చింతలపూడి పంచాయతీ శివారు వీరబద్రపేట గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆదివాసి గిరిజనులు మోకాళ్ళుపై కూర్చొని చేతులు ఎత్తి దండం పెట్టి పవన్ కల్యాణ్ బాబు మా గ్రామానికి రోడ్డు వేయాలని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. సోమవారం గిరిజనులు చేపట్టిన ఈ నిరసన కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ఇదే గ్రామానికి చెందిన ముగ్గురు చిన్నారులు రోడ్డు సౌకర్యం లేక , మెరుగైన వైద్యం అందక వారం రోజులు వ్యవధిలో గమ్మేల ప్రవీణ్, సూకురి చిన్నారి, గమ్మేల కావ్య అనే ముగ్గురు చిన్నారులు మృతి చెందారని తెలిపారు. వీర భద్రపేట జంక్షన్ నుంచి చింతలపూడి మెయిన్ రోడ్డుకు కిలోమీటరు దూరం. కనీసం గ్రావేల్ రోడ్డు అయిన వేయాలని గిరిజనులు మోర పెట్టుకున్న పట్టించుకోనే నాదుడే..లేరని వాపోయారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో బురదలో కూర్చొని రోడ్డు వేయాలని గిరిజనులు నిరసన తెలిపారని, దీంతో అధికారులు హుటాహుటిన గ్రామాన్ని సందర్శించి సి సి రోడ్లుకు ఇస్ట్ మేట్ వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలియజేశారని తెలిపారు. నేటికీ అతి గతి లేదన్నారు. ఈ రోడ్డు సౌకర్యం కల్పిస్తే అనంతగిరి మండలం లోని సోలుబోంగు, వలసల గురువు, పాటిగరువు గ్రామాల్లో గిరిజనులు కష్టాలు తీరుతాయని తెలిపారు. మండల కేంద్రానికి కేవలం 8 కిలో మీటర్ల దూరంలోని ఉన్న గిరిజన గ్రామానికి సైతం డోలి మోతలు, మరణమృదంగాలు తప్పడం లేదన్నారు. గిరిజన ప్రాంతంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించి ప్రతి గిరిజన గ్రామానికి రోడ్లు సౌకర్యం కల్పిస్తామని చేప్పారని తెలిపారు. వర్షం వస్తే డోలికట్టి గ్రామంలోకి తీసుకువెళ్తున్నారంటే గిరిజనులు దుస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చునని తెలిపారు.ఇంతటి దౌర్భగపు పరిస్థితిలలో గిరిజనులు మగ్గి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వీరబద్రపేట గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి గిరిజన గ్రామానికి లింక్ రోడ్లు సౌకర్యాలు కల్పించాలని, గిరిజనులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె. ఈశ్వరావు, తామార్ల కూమార్, బచ్చల రమణ, గమ్మేల శ్రీను, దిప్పల దేముడు, గమ్మేల సింహాచలం, గమ్మేల రాజు.గమ్మేల దేముడు, కాకర గంగరాజుతో పాటు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# పి. వి సునీల్ కుమార్ సస్పెన్స్ ను వెంటనే రద్దు చేయాలి

### తిరిగి దళిత ఐపిఎస్ అధికారికి పోస్టింగ్ ఇవ్వాలి

### అంబేద్కర్ ఆశయ సాధన సమితి డిమాండ్



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : దళిత ఐపీఎస్ అధికారి పి. వి సునీల్ కుమార్ సస్పెన్స్ ను వెంటనే రద్దు చేయాలని మండల అంబేద్కర్ ఆశయ సాధన సమితి కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రం దేవరాపల్లిలో సోమవారం మండల సమితి అధ్యక్ష, కార్యదర్శులు కాటపల్లి అప్పారావు, పతివాడ నాగభూషణం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఒక సీనియర్ ఐపీఎస్ అధికారిని ఈ విధంగా అవమానించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఒక ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తి ఎక్కడ ఏపీ రాష్ట్రానికి డీజీపీ ఐపోతాడేమో అన్న అక్కసుతోనే ఐపీఎస్ ఆఫీసర్ పీవీ సునీల్ కుమార్ పై కూటమి ప్రభుత్వం సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు .సునీల్ కుమార్ పర్మిషన్ లేకుండా విదేశాలకు వెళ్లారనే నెపంతో సస్పెండ్ చేయడం ఘోరమైన విషయమన్నారు .ఆయన అందరి లాగా డిప్లొమాటిక్ పాస్పోర్ట్ తో వెళ్లలేదన్నారు . అయనకు 30 సంవత్సరాల సర్వీస్లో ఆ అవకాశాన్ని ప్రభుత్వాలు ఇవ్వలేదు. ఈ రూల్ ను అప్లై చేస్తే దేశంలో సగం మంది సివిల్ సర్వెంట్స్ సర్వీసులో ఉండరన్నారు .ఏ మాత్రం నిజాయితీ ఉన్నా మీరు, గత ప్రభుత్వ పాలకులు ఇతర సివిల్ సర్వెంట్స్, విదేశాల టూర్ షెడ్యూల్స్ ను బయట పెడితే అలాంటివి ఎన్ని ఉల్లంఘనలు ఎంత మంది చేశారో ప్రజలకు తెలుస్తుందన్నారు . అలాగే రాజకీయ నాయకులు ఇతర దేశాల్లో తిరిగిన టూర్ షెడ్యూల్ కూడా బహిర్గతం చేయండన్నారు.ప్రజలు డబ్బులు మీరు ఎంత నిజాయితీగా ఖర్చు పెట్టారో తెలుస్తుందన్నారు . సునీల్ కుమార్ సొంత ఖర్చుతో విదేశాలకు వెళ్లొస్తే ఇబ్బంది ఏమిటన్నారు . బీసీలు, ఎస్సీ, ఎస్టీలు విమానాలు ఎక్కకూడదా, వాళ్ల పిల్లలు విదేశాల్లో చదివించకూడదా, వాళ్లను చూడడానికి తల్లి తండ్రులు విదేశాలకు వెళ్లకూడదా, ఇవన్నీ మీ ఆధిపత్య పాలకవర్గాలకేనా అని అంబేద్కర్ ఆశయ సాధన సమితి సభ్యులు ప్రశ్నించారు. సునీల్ కుమార్ సస్పెషన్ ను ఎత్తివేసి, మరలా ఆయనకి పోస్టింగ్ వెంటనే ఇవ్వాలని సమితి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఉల్లి పరశు రాం, ఉల్లి సింహాద్రి, దండ పైడియ్య, యు. చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# నేడు కె.ఎం పాలెంలో ఆంజనేయస్వామి తీర్థం

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని కొత్తూరు ముత్యాలమ్మపాలెం గ్రామంలో మంగళవారం శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి జిల్లా స్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు భారీ నగదు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో తెలుగు -2, హిందీ - 2 సాంస్క్రిట్ - 2, జి ఎఫ్ సి -2 పరీక్షలకు 209 మంది విద్యార్థులకు 206 మంది విద్యార్థులు హాజరయ్యారు. 8 రూముల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

## ఈనెల 7న మండల సర్వసభ్య సమావేశం



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : ఈనెల 7న మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ బడుగు రమేష్ అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు అందరూ హాజరవ్వాలని కోరారు . ఈ మేరకు మండలంలోని అన్నీ శాఖల అధికారులందరూ పూర్తి సమాచారం తో సర్వసభ్య సమావేశానికి విధిగా హాజరవ్వాలని ఆయన ఆదేశించారు.

## మంచినీటి కుళాయిలు మరమ్మతులు చేయాలి

### పీసా కార్యదర్శి రామన్న



అనంతగిరి, అస్త్రం ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం వేంగడ పంచాయితీ సూకుడుపుట్టు గ్రామంలో పీసా కమిటీ కార్యదర్శి మజ్జి రామన్న గ్రామంలో పర్యటించి గ్రామసమస్యలు అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉన్నదని,పంచాయతీ అధికారులు, పంచాయతీ ప్రజా ప్రతినిధులు మంచినీళ్లు ఉన్నాయా లేదా అనేది కూడా పట్టించుకోవడం లేదని,గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి ట్యాపులు ఉన్నాయి కాని మంచినీళ్ల రావడం లేదని.పంచాయతీ నిధులతో మంచినీటి కొళాయిలు మరమ్మతులు చెయ్యవచ్చు కాని చెయ్యడం లేదని.వేసవి కాలంలో మంచినీళ్లు ఇంకిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.కావునప్రజలకు మంచినీళ్లు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చోరవ తీసుకొని మంచినీళ్లు సరఫరా చేయాలని పీసా కమిటీ కార్యదర్శి రామన్న డిమాండ్ చేశారు.




## బాలల హక్కుల పరిరక్షణ కమిటీల ఏర్పాటు

కొయ్యూరు అస్త్రం ప్రతినిది : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో జిల్లాల వారీగా నూతన బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రస్థాయి కమిటీ ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు.ఈ కార్యక్రమం అనంతరం వివిధ జిల్లాలకు నూతన కమిటీ కార్యవర్గాలు ఎంపికలుచేసారు, అల్లూరి సీతారామరాజు జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు.ఈ జిల్లా కమిటీలో కొయ్యూరు మండలానికి చెందిన రీమల గంగాధర్ అల్లూరి సీతారామరాజు జిల్లా బాలల హక్కుల పరిరక్షణ జిల్లా కో కన్వీనర్ గా నియమితులైయ్యారు. ఈ అవకాశం బాలల హక్కుల పరిరక్షణ రాష్ట్ర కోకన్వీనర్ కాంగు శుభ(చిన్ని) ఆశీస్సులతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ వారు గంగాధర్ నుఎంపిక చేశారు.బాలల పట్ల, బాలల సమస్య పట్ల, బాలల హక్కుల పట్ల, బాలల జీవన విధానం పట్ల, బాలల ఆరోగ్యం పట్ల పనిచేయుటకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ వారికి ఆయన హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గేటుపడగానే వాహనాలు ఆగల్సిందే!

### అత్యవసరమైన తప్పని ఆటంకం

### ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం.




దుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి: జాతీయ రహదారి ఎన్ హెచ్ ఫైవ్ 16 ఈ వచ్చినప్పటికీ గిరిజన ప్రాంతంలో వాహనదారులకు నిరీక్షణ తప్పడం లేదు. దుంబ్రిగుడ మండల కేంద్రంలో గల కురిడీ రైల్వే గేటు గేటు పడగానే ఎంత అత్యవసరమైన ఆగిపోవలసిందే. హైవే వచ్చినప్పుడు ఫ్లై ఓవర్ వంతెన సౌకర్యంతో వాహనదారులకు నిరీక్షణ తిప్పలు తప్పుతాయనుకున్నారు. కానీ మొదట్లో ఏ విధంగా గేటు పడగానే వాహనదారులు నిరీక్షించేవారో అదేవిధంగా కొనసాగుతుంది. హైవే వచ్చినప్పటికి మార్పు లేకపోవడం తో వాహనదారులు ఈ సమస్య పరిష్కరించేలా అధికారులు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేసి ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణానికి కృషి చేయాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు. ఈ సందర్భంగా గేటువద్ద ఆగిన వాహనదారుల అభిప్రాయం అధికారులు ప్రజా ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కురిడి రైల్వే గేట్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం కొరకు కృషిచేసి వాహనదారులకు గమ్యాన్ని చేరుకోవటానికి ట్రాఫిక్ సమస్య నుండి ఉపశమనం కలిపించాలని కోరుతున్నారు.